# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
# ప్రారంభ పరీక్ష / యూనిట్ పరీక్ష
# జూలై - 2011

విషయం : సాంఘీకశాస్త్రం తరగతి : 8వ

===========================================================

| | C1 | C2 | C3 | C4 | |
|---|---|---|---|---|---|
| సామర్థ్యం | C1 | C2 | C3 | C4 | |
| గ్రేడు | | | | | |

## I విషయావగాహన

1. భూ అంతార్భాగం గురించి వివరించుము?
2. యూరోపియను దేశాల వారు వలసలు స్థాపించడానికి దారి తీసిన పరిస్థితులేవి?
3. ప్రాథమిక హక్కులకు, నైతిక హక్కులకు గల భేదాలను తెల్పుము.

## II సమాచార నైపుణ్యాలు

ఈస్టిండియా కంపెనీ తరపున బెంగాలు గవర్నర్లుగా పనిచేసిన వారు భారతదేశంలో అనేక సంస్కరణలు చేపట్టడం జరిగింది. వారన్ హెస్టింగ్స్ (1773-1785) ద్వంద్వ ప్రభుత్వాన్ని మరియు శిస్తు వసూలులో వేలం వేసే పద్ధతిని రద్దు చేశాడు. హిందూన్యాయ సూత్రాలను క్రోడీకరించాడు. కారణ్ వాలిస్ (1786-1793) కారన్ వాలీస్ కోడ్‌ను భారతదేశ కోర్టులలో అమలుకు న్యాయసూత్రాలు రాయించాడు. గ్రామ పంచాయతి వ్యవస్థను రద్దు చేసాడు. వెల్లస్లీ (1798-1805) సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టాడు. విలియమ్ బెంటింగ్ (1828-1835) ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టుట, సతిసహగమనం, సాంఘిక దురాచారాలు రద్దుచేసాడు. డల్హౌసి (1848-1856) రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. స్త్రీ విద్యను, భారతీయ భాషలను ప్రోత్సహించాడు.

| క్ర.సం. | గవర్నర్ జనరల్ పేరు | కాలం | ప్రవేశపెట్టిన సంస్కరణలు |
|---|---|---|---|
| | | | |

1. సాంఘిక దురాచారాలను ఏ కాలంలో రద్దు చేశారు?
2. న్యాయ సూత్రాలను గురించి సంస్కరణలు చేసిన వారు ఎవరు?
3. వారన్ హెస్టింగ్ చేసిన సంస్కరణలు ఏవి?

## III పటనైపుణ్యాలు

ఎ). పటాన్ని చదవడం




1. పై పటాన్ని పరిశీలించి సముద్రతీర జిల్లాలు మూడింటి పేర్లు రాయండి?

బి). పటంలో గుర్తించడం



పై పటంలో ఈ క్రింది రాష్ట్రాలను గుర్తించండి.

ఎ) బీహార్ బి) ఆంధ్రప్రదేశ్ సి) పశ్చిమబెంగాల్

## IV సామాజిక అంశాలపై ప్రతిస్పందన - ఆలోచింపచేసే ప్రశ్నలు

1. రాహు, కేతువులు సూర్య, చంద్రులను మింగడం వలన గ్రహణాలు ఏర్పడుతున్నాయా చర్చించండి.
2. నైతిక విధులను నీవు ఎలా ఆచరించగలవు?
3. "కొరత - ఎంపిక" అనే మౌళిక భావనల ఆధారంగా ఒక ఆలోచింపచేసే ప్రశ్నను రాయండి.